క్లుప్తంగా

నేడు మంత్రి జోగి పర్యటన

కంకిపాడు: మండలంలోని పలు గ్రామాల్లో రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ అభ్యర్థి జోగి రమేష్ మంగళవారం విస్తృతంగా పర్యటించనున్నట్లు ఏఎంసీ వైస్ చైర్మన్ మాదు వసంతరావు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఉదయం 7 గంటలకు మారేడుమాక, 9 గంటలకు మంతెన, సాయంత్రం 5 గంటలకు వేల్పూరు, ఉప్పలూరు గ్రామాల్లో మంత్రి జోగి రమేష్ ఇంటింటి ప్రచారం సాగిస్తారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పాలన ప్రజలకు వివరిస్తారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పింఛన్ సొమ్ము రూ.5.59 కోట్లు విడుదల

పెనమలూరు: పెనమలూరు మండలం, తాడిగడప మున్సిపాలిటీలలో ఉన్న పింఛన్ లబ్ధిదారులకు ప్రభుత్వం ఈ నెల పింఛన్‌కు రూ.5.59 కోట్ల నిధులు చేసి విడుదల చేసింది. పెనమలూరు మండలంలో 5,792 మంది పింఛన్ లబ్ధిదారులు ఉండగా వారికి రూ.1,72,85,500, తాడిగడప మున్సిపాలిటీలో 12,836 మందికి రూ. 3,86,97,500 చొప్పున ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఈ నెల 1వ తేదీన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో పింఛన్ సొమ్ము ప్రభుత్వం జమ చేస్తుంది. వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారి ఇళ్లకు సచివాలయం సిబ్బంది వచ్చి పింఛన్ సొమ్ము ఇస్తారు.

అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం

రూ.5 లక్షల ఆస్తినష్టం



ఉయ్యూరు: అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని కలవపాముల గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం..గ్రామంలోని ఎస్సీ కాలనీలో విద్యుత్ షార్టు సర్క్యూట్ కారణంగా గుడే జ్ఞానేష్‌కు చెందిన పూరిల్లు దగ్ధమైంది. జ్ఞానేష్‌తో పాటు కుటుంబ సభ్యులు సోమవారం ఉదయం పనులకు వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించి గ్యాస్ సిలెండరు లీకై మంటలు వ్యాప్తి చెందటంతో ఇంటిలో ఉన్న సామాన్లు పూర్తిగా కాలిపోయాయి. డ్వాక్రా రుణం కింద రూ.2 లక్షలు నగదు ఇంట్లో ఉంచామని, అందులో రూ.30 వేలు అప్పులు తీర్చగా రూ.1.70 లక్షలు మంటల్లో కాలిబూడిదయ్యాయని జ్ఞానేష్ కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన చెందారు. సామగ్రి కాలిపోవటంతో నిరాశ్రయులయ్యారు. అగ్ని మాపక సిబ్బంది మంటలను అదుపుచేశారు. ఘటనాస్థలానికి సర్పంచ్ పొనుగుమాటి బాలస్వామి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించి అండగా నిలిచారు.

కోడిగుడ్ల పంపిణీ



పెనమలూరు: యేసుపాదం చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో యానాదుల కుటుంబాలకు ఆహారం పంపిణీ చేశారు. ప్రాజెక్టు ఆఫీసర్ కాకి జాషువా సోమవారం వివరాలు తెలుపుతూ పోరంకి, పెనమలూరు, గోసాల, కంకిపాడు ప్రాంతాల్లో ఉన్న యానాదుల కుటుంబాలకు తమ సొసైటీ ద్వారా కోడి గుడ్లు, హైడ్రేజేషన్ మిశ్రమ పొడి, శానిటరీ నాప్కిన్స్, చల్లని నీరు నిల్వ ఉంచుకోవటానికి కుండలు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వినయ్‌కుమార్, పల్లవి, పాల్ పలువురు పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలి



విజయవాడరూరల్: వచ్చే నెల 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎంపీటీసీ సభ్యులు సహకరించాలని ఎంపీపీ చెన్ను ప్రసన్న కుమారి విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సమావేశం జరిగింది. ఎన్నికల సంఘం నిబంధనలు అనుసరించి సమావేశంలో అభివృద్ధి పనులకు సంబంధించి ఎలాంటి తీర్మానాలు చేయడం లేదని పేర్కొన్నారు. ఎన్నికలు పూర్తయిన పిమ్మట మరో సారి సాధారణ సమావేశం ఉంటుందన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ వేమూరి సురేష్, ఎంపీటీసీ సభ్యులు అధికారులు ఎంపీడీఓ ఎ.శ్రీరమ్య, తహసీల్దార్ పి.మాధురి, ఈఓఆర్డీ బీఎల్‌పీ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

మాయదారి కూటమికి బుద్ధి చెప్పండి

- రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్
- గొల్లగూడెం, కోలవెన్ను, గొడవర్రు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం



కోలవెన్ను ప్రచారంలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి జోగి రమేష్

కంకిపాడు: మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెడుతున్న మాయదారి కూటమికి తగిన బుద్ధి చెప్పాలని రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ అభ్యర్థి జోగి రమేష్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని గొల్లగూడెం, కోలవెన్ను, గొడవర్రు గ్రామాల్లో సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం సాగించారు. 58 నెలల పాటు వైఎస్సార్ సీపీ హయాంలో జరిగిన సంక్షేమాన్ని, ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే వైఎస్సార్ సీపీని గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. ఇవ్వని హామీలను సైతం సంక్షేమ పథకాల రూపంలో తెచ్చి ప్రజా సంక్షేమానికి సీఎం జగనన్న బాటలు వేశారన్నారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమాన్ని ప్రతి గడపకూ చేర్చారన్నారు. విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు, వివిధ రంగాల్లో వినూత్న సంస్కరణల ద్వారా అభివృద్ధికి పునాదులు వేశారన్నారు. వైఎస్సార్‌సీపీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ప్రతిపక్షాలకు కళ్లుకుడుతున్నాయని ఆరోపించారు. టీడీపీ, జనసేన, బీజేపీలు కూటమిగా ఏర్పడి మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నాయని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో టీడీపీ ఇచ్చిన హామీలు ఏ మేరకు నెరవేర్చిందో అందరికీ తెలుసునన్నారు. ఇచ్చిన మాట మీద నిలబడలేని వ్యక్తి చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. వైఎస్సార్‌సీపీకి విజయాన్ని అందించాలని పిలుపునిచ్చారు. సర్పంచ్‌లు నత్తా దుర్గాభవాని, మేరుగు విజయ చంద్రశేఖర్, సిహెచ్ ఆదర్శకుమార్, బొమ్మారెడ్డి శివనాగిరెడ్డి, ఎంపీటీసీలు కూరపాటి విజయకుమారి, తోకల ఉమాదేవి, చుండూరు నిర్మలజ్యోతి, చిట్టూరు ప్రసాద్, కోనా కిషోర్, ఏఎంసీ వైస్‌చైర్మన్ మాదు వసంతరావు, అగ్రిబోర్డు మాజీ చైర్మన్ నత్తా వెంకటేశ్వరరావు, చైర్మన్ చాట్ల విజయ్‌బాబు, ఉమెన్ ఫైనాన్స్, సగర కార్పొరేషన్ డైరెక్టర్లు నందిపాటి బిందుమాధవి, నక్కా శ్రీనివాసరావు, నాయకులు శీలం శ్రీరాములు, నత్తా రామ్మోహన్‌రావు, పి. ప్రసాద్, మొవ్వా బాల, కాగిత రాజా రమేష్, చుండూరు మోహన్‌రావు, బిహెచ్ రాజగోపాల్‌రెడ్డి, వనాబత్తిన ఆంజనేయులు, దేవరపల్లి అనిల్, ఉదయ్, బూసే నాని, ఈదా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

విజయమే లక్ష్యంగా పనిచేయాలి

కంకిపాడు: సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ పిలుపునిచ్చారు. మండలంలోని గొల్లగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని మంత్రి జోగి రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నేతల చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రమేష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలు పేదలు, పెత్తందార్లకు మధ్య జరిగే యుద్ధమన్నారు. ఐకమత్యంతో అంతా కలిసి కట్టుగా పనిచేసి సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి పాటుపడాలన్నారు. వైఎస్సార్ సీపీతోనే ప్రజా సంక్షేమం ముడిపడి ఉందన్నారు. పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ నత్తా దుర్గాభవాని, అగ్రిబోర్డు మాజీ చైర్మన్ నత్తా వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ కె.విజయకుమారి, నత్తా రామ్మోహన్‌రావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పథకాలు కొనసాగాలంటే జగనన్నను గెలిపించండి



యనమలకుదురులో ఎన్నికల ప్రచారంలో జోగి రాజీవ్

పెనమలూరు: సంక్షేమ పథకాలు కనసాగాలంటే జగనన్నకు ఓటు వేసి సీఎం చేయాలని మంత్రి జోగి రమేష్ తనయుడు జోగి రాజీవ్ అన్నారు. యనమలకుదురులో సోమవారం 19వ డివిజన్‌లో రాజీవ్ ఎన్నికల ప్రచారం చేశారు. రాజీవ్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు జగనన్న అమలు చేశారన్నారు. అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందాయని తెలిపారు. సంక్షేమ పథకాలతో చాలా కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని వివరించారు. ఈ ఎన్నికల్లో కూడా జగనన్నను గెలిపించి తిరిగి ముఖ్యమంత్రిని చేస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. చంద్రబాబు వస్తే సంక్షేమ పథకాలు రద్దుచేస్తారని అన్నారు. ప్రజలు వాస్తవాలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. మన ఎన్నికల గుర్తు ఫ్యాన్ అని ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఘన విజయం చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు యార్లగడ్డ నాగబాబు, వీరబాబు, కోసూరి నరేష్‌కుమార్, కసిరెడ్డి, అనిల్‌రోడ్డి, దశమంతరవు, వరప్రసాద్, సుందర్, చంటి, రహీం పలువురు పాల్గొన్నారు.

జగన్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిదీ



నున్నలో ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు

నున్న(విజయవాడరూరల్): ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నున్న గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు 8, 9 వార్డుల్లో ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఆ పథకాలు కొనసాగాలంటే మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం వుందని ప్రజలకు తెలియజేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీ మోహన్ ఆధ్వర్యంలో గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు వివరించారు. రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం, ఓవర్‌హెడ్ ట్యాంక్‌ల నిర్మాణంతో పాటు మైక్రోఫిల్టర్ బెడ్స్ నిర్మాణం జరిగినట్లు వివరించారు. పోలవరం కాల్వ నుంచి చెరువులకు సాగు నీరు తోడేందుకు అవసరమైన మోటర్లను అందించిన ఎమ్మెల్యే వంశీమోహన్‌ను మరోసారి దీవించి గెలిపించుకోవాలని తెలియజేశారు. ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటూ సమస్యలను పరిష్కరించే సత్తా వున్న వంశీకి, ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావులకు ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో గ్రామ పార్టీ కన్వీనర్ పోలారెడ్డి చంద్రరెడ్డి, సర్పంచి కాటూరి సరళ, ఉప సర్పంచి కలకోటి బ్రహ్మానంద రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పోలారెడ్డి ప్రసాద్‌రెడ్డి, ప్రత్తిపాటి రవీంద్ర, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ యర్కారెడ్డి నాగిరెడ్డి, పార్టీ నాయకులు భీమవరపు శివరామిరెడ్డి, జీతం శ్రీనివాసరావు, జిల్లా శాలివాహన సంఘం అధ్యక్షుడు బొమ్మిన శ్రీనివాసరావు, దండు సుబ్రహ్మణ్యంరాజు, రమేష్‌రెడ్డి, బొంతు సాంబిరెడ్డి పలువురు వార్డు సభ్యులు, కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు ఘనత సీఎం జగన్‌దే



నిడమానూరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పరిమి సింధూర

రామవరప్పాడు: గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రాష్ట్రంలో అర్హులైనవారందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని నిడమానూరు వైఎస్సార్ సీపీ మహిళా అధ్యక్షురాలు పరిమి సింధూర అన్నారు. విజయవాడ రూరల్ మండలం నిడమానూరులో వైఎస్సార్ సీపీ గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్ విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలోని పలు ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా పరిమి సింధూర మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేసి మాట తప్పని మడమ తిప్పని నాయకుడిగా జగనన్న నిరూపించుకున్నారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయన్నారు. రాష్ట్రాభివృద్ధి జరగాలన్న, సంక్షేమ పథకాలు కొనసాగాలన్న జగన్‌ను మళ్లీ సీఎంగా గెలిపించుకోవాలన్నారు. గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. రైతులకు తన సొంత ఖర్చుతో బోర్లు ఏర్పాటు, జగనన్న ప్రభుత్వంలో నియోజకవర్గంలోని ప్రతి మండలంలో కోట్ల రూపాలతో అభివృద్ధి పనులు చేసి చూపించారన్నారు. రాష్ట్రానికి సీఎంగా జగనన్నను, నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా వల్లభనేని వంశీమోహన్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ విజయం చేకూర్చాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పొల్లకట్టు కల్యాణ్, షేక్ ఆశ, నారాయణ, బొడ్డు రవి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జగన్‌ను ఎదుర్కోలేకే ప్రతిపక్షాలన్నీ ఏకం



ప్రసాదంపాడులో ఎన్నికల ప్రచారంలో కొమ్మా, జెడ్పీటీసీ తదితరులు

రామవరప్పాడు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఒక్కడిని ఎదుర్కోలేక ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై కుట్ర రాజకీయాలు చేస్తున్నాయని వీటిని మనందరం కలిసి తిప్పి కొట్టాలని గొల్లపూడి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ కొమ్మా కోటేశ్వరరావు అన్నారు. విజయవాడరూరల్ మండలం ప్రసాదంపాడులోని పలు ప్రాంతాల్లో వైఎస్సార్ సీపీ గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్ విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ సువర్ణరాజు, పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ పర్యటించి వైఎస్సార్ సీపీ ఎన్నికల మేనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా కొమ్మా మాట్లాడుతూ చంద్రబాబు దొంగ హామీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ప్రజలు తమ ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి జగన్‌ను మళ్లీ సీఎం చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో రామవరప్పాడు సొసైటీ చైర్మన్ సాదం వెంకటేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ చెన్ను కమల్‌రాజు, యూత్ నాయకులు పిన్నిబోయిన రవికుమార్, ఎంపీటీసీ దూరు రత్నం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెనమలూరు బరిలో 11 మంది



జోగి రమేష్



బోడె ప్రసాద్

పెనమలూరు: పెనమలూరు అసెంబ్లీ స్థానానికి పోటీలో 11 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. నామినేషన్లు వేసిన 12 మందిలో స్వతంత్ర అభ్యర్థి జొన్నలగడ్డ సతీష్ తన నామినేషన్ ఉపసంహరించుకున్నాడు. దీంతో ఎన్నికల బరిలో 11 మంది అభ్యర్థులు మిగిలారు. బరిలో ఉన్న అభ్యర్థుల వివరాలు, ఎన్నికల గుర్తులు ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.రాజు సోమవారం వెల్లడించారు. వైఎస్సార్ సీపీ నుంచి జోగి రమేష్ ఎన్నికల గుర్తు (ఫ్యాన్) , కాంగ్రెస్ వెలిశిల సుబ్రహ్మణ్యం(హస్తం), టీడీపీ బోడె ప్రసాద్ (సైకిల్), బీఎస్పీ సోము మహేశ్వరరావు (ఏనుగు), భారత చైతన్య యువజన పార్టీ గుర్రాల హరీషా (రైతు), పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా చక్కా ఏడుకొండలు (టెలివిజన్), తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ మరీదు శశిధర్ (రబ్బర్‌స్టాంప్), జై భీమ్‌రావ్ భారత్ పార్టీ సదర్ల ప్రసాదరావు (మంచం), స్వతంత్ర అభ్యర్థులుగా పచ్చిపల్ల కనకదుర్గారావు (బకెట్), గోగంరాజు (బ్యాట్), మారదాని విజయ (ఫ్లూట్) ఉన్నారు.

గన్నవరం బరిలో 12 మంది



వల్లభనేని వంశీ



యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరం: గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గానికిసంబంధించిన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ సోమవారంతో ముగిసింది. మొత్తం 14 మంది అభ్యర్థులలో బీఎస్పీ అభ్యర్థి సింహాద్రి రాఘవేంద్రరావు, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పైలా అజయ్ తమ నామినేషన్ల విత్‌డ్రా చేసుకున్నారు. దీంతో అసెంబ్లీ నియోజకవర్గ బరిలో 12 మంది అభ్యర్థులు నిలిచారు. వీరిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు సంబంధించి పోటీలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్, సీపీఎం అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావు, టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఉన్నారు. రిజిస్టరైన రాజకీయ పార్టీల నుంచి తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ అభ్యర్థి తాడంకి జగదీష్ రామచంద్రరావు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి దొండపాటి ఆనంద్ ప్రసాద్, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి పొట్లూరి రవీంద్రకుమార్ పోటీలో నిలిచారు.

స్వతంత్ర అభ్యర్థుల గుర్తులు

అసెంబ్లీ నియోజకవర్గ పోటీలో నిలిచిన ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారి గీతాంజలిశర్మ గుర్తులు కేటాయించారు. ప్రతిపాటి అరుణకుమారికి ఆపిల్, కొర్రపోలు శ్రీనివాసరావుకు గ్యాస్ సిలిండర్, గుంటుపల్లి ఉమామహేశ్వరరావుకు విజిల్, పొట్లూరి శ్రీదేవికి ఏడు రేఖలతో కలం పాళి, వల్లభనేని మోహన్ వంశీకృష్ణకు గ్లాస్ టంబ్లర్, సర్నాల విజయదుర్గకు ఉంగరం గుర్తును కేటాయింపు చేశారు.

ఓటు హక్కుతోనే ప్రజాస్వామ్య మనుగడ

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ):ఓటు హక్కును వినియోగించుకోవటం ద్వారా ప్రజాస్వామ్య మనుగడకు ప్రజలందరూ అండగా ఉండాలని విజయవాడ హోల్‌సేల్ అండ్ రిటైల్ పూజా మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గోకవరపు మురళీకృష్ణ, ఎం.కృష్ణారావు తెలిపారు. ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరుతూ అవగాహన ర్యాలీని సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా సామారంగంచౌక్ నుంచి బయలుదేరిన ప్రదర్శన మొయిన్‌బజార్, శివాలయంవీధి, కెనాల్‌రోడ్డు తదితర ప్రాంతాల మీదుగా ముందుకు సాగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గోకవరపు మురళీకృష్ణ, కృష్ణారావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో దేశ సాధారణ ఎన్నికల్లో పౌరులందరూ లింగ, వర్ణ, కులమతాలకు అతీతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. 1952లో ప్రారంభమైన ఎన్నికల్లో కేవలం 34 కోట్ల మంది ప్రజలు మాత్రమే ఉన్నారన్నారు. కానీ నేడు అక్షరాస్యతతో పాటుగా అనేక రంగాల్లో అభివృద్ధి సాధించామని చెప్పారు. 145 కోట్ల జనాభా ఉన్న దేశంలో ఇంకా ఓటు హక్కు వినియోగించుకోవటానికి వెనుకబాటు ఉండటం దారుణమన్నారు. ఎన్నికల రోజును శెలవు రోజుగా కాకుండా చాలా కీలకమైన రోజుగా భావించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొత్తమాసు సుబ్రహ్మణ్యం, సభ్యులు గోలపూడి శ్రీనివాసరావు, శివరామ్ శేఖర్, నందిపాటి పవన్, కారంశెట్టి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్



గ్రామస్తులకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్

గన్నవరం రూరల్ : మండలంలోని ముస్తాబాద గ్రామంలో సోమవారం సాయంత్రం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక వెదురుపావులూరు హైస్కూల్ ఎదుట ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి నాయకులతో కలసి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రచారం ప్రారంభించారు. వెదురుపావులూరు ఆర్చి మీదుగా మర్రి చెట్టు సెంటర్‌కు చేరుకున్నారు. కార్యకర్తలు, నాయకులు, గ్రామ ప్రజలు ఉత్సాహంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారానికి గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. తీన్‌మార్ డప్పులతో అపూర్వ స్వాగతం పలికారు. ప్రతి గడపకు పారదర్శకంగా అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేసిన వైఎస్సార్ సీపీని ఆశీర్వదించాలని కోరారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావుకు, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మేనిఫెస్టోలో సంక్షేమాన్ని, అభివృద్ధిని మరింతగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రకటించారని, అమ్మ ఒడి రూ.17 వేలకు పెంచటంతో పాటు మహిళలకు, వివిధ సామాజిక వర్గాలకు, చేతి వృత్తుల వారికి, డ్రైవర్లకు సంక్షేమాన్ని ప్రకటించారని తెలిపారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గోసుల శివభరత్‌రెడ్డి, రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కనుమూరి సుబ్బరాజు, ఎంపీపీ అనగాని రవి, జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి, ఎంపీటీసీలు గూటాల భాగ్యరాజ్, షేక్‌మున్ని, పార్టీ నాయకులు మేడసాని శ్రీనివాస చౌదరి, కై లే శివకుమార్, మేచినేని బాబు, కైలే ఆదిలక్ష్మి, బొమ్మారెడ్డి వెంకట నరసింహారెడ్డి, షేక్ బాజీ, పల్లి వీరయ్య, బండారుపల్లి కోటేశ్వరరావు, కూరేటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చెప్పాడంటే చేస్తాడనే నమ్మకం కల్పించిన జగన్



బండారుగూడెంలో వంశీతో ఉత్సాహంగా మహిళలు

ఉంగుటూరు: చెప్పాడంటే చేస్తాడనే నమ్మకాన్ని ప్రజల్లో నింపిన వ్యక్తి సీఎం జగన్‌మోహన్ రెడ్డి అని గన్నవరం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్ అన్నారు. బాపులపాడు మండలం బండారుగూడెం, సీతారామపురం(ఏ) గ్రామాల్లో సోమవారం ఉదయం వంశీమోహన్, వైఎస్సార్ సీపీ నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ప్రకటించే మేనిఫెస్టోలను బైబిల్, ఖురాన్, భగవద్గీత వంటి పవిత్ర గ్రంథాలుగా భావించాలని సూచించిన వ్యక్తి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని అన్నారు. జగన్ గత ఎన్నికలలో ఇచ్చిన హామిలు అమలు చేయడమేకాకుండా ఇవ్వని వాటిని కూడా అమలు చేసి చూపిచారన్నారు. గతంలో కంటే మెరుగైన విధంగా నవరత్నాల ప్లస్ పేరుతో వివిధ సంక్షేమ పథకాల లబ్ధిని పెంచడం వలన పేదలకు మరింత మేలు జరుగుతుందన్నారు. జగన్‌కు మరొకసారి అవకాశమిస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. పథకాలు నిరాటంకంగా కొనసాగడానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రావాలని చెప్పారు. ఫ్యానుగుర్తుపై ఓటు వేసి గన్నవరం ఎమ్మెల్యేగా తనను, మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావులను అఖండ మెజార్టీతో గెలిపించాలని వంశీ కోరారు.

వంశీమోహన్‌కు ఘన స్వాగతం..

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్‌కు బండారుగూడెం, సీతారామపురం(ఏ) గ్రామాల్లో పూలమాలలు, హారతులతో ఘన స్వాగతం పలికారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని హారతులు పట్టారు. సీఎం జన్‌మోహన్ రెడ్డిని మరొకసారి గెలిపించుకునేందుకు తామంతా సిద్ధమని నినాదాలతో ప్రచారం ఉత్సాహంగా సాగింది. రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కనుమూరి సుబ్బరాజు(రాజాబాబు), వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ గోసుల శివభరత్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కోమరవల్లి గంగాభవాని, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి వెలగపల్లి ప్రదీప్, సీతారామపురం ఏ మాజీ ఎంపీటీసీ కొండేటి రామకోటయ్య, ఎంపీపీ ఎర్రగొర్ల నగేష్, బండారుగూడెం సర్పంచ్ వడ్లమూడి తిరుపతిరావు, ఉంగుటూరు మండల పార్టీ అధ్యక్షుడు వింత శంకర్‌రెడ్డి, జేఏసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి(నాని), వింత సాంబిరెడ్డి, భీమవరపు యతేంద్ర రామకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ కుటుంబాలు



సిద్ధిఖ్‌నగర్‌లో మంత్రి జోగి రమేష్ ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్న టీడీపీ నేతలు

పెనమలూరు: వైఎస్సార్ సీపీలో చేరికలు ఊపందుకున్నాయి. కానూరు సిద్ధిఖ్‌నగర్‌లో ఆదివారం రాత్రి మంత్రి జోగి రమేష్ సమక్షంలో టీడీపీకి చెందిన 50 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. మంత్రి జోగి రమేష్ ఆదివారం రాత్రి సిద్ధిఖ్‌నగర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో టీడీపీ నేతలు ప్రవీణ్, కరీముల్లా, జ్యోతితో పాటు 50 కుటుంబాలకు చెందిన 200 మందికి పైగా వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మంత్రి జోగి రమేష్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ చైర్మన్ దేవభక్తుని చక్రవర్తి, మాజీ సర్పంచి దేవభక్తుని సుబ్బారావు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటర్లకు స్లిప్పుల పంపిణీ



పెనమలూరులో ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేస్తున్న వీఆర్వో దేవప్రియుడు

పెనమలూరు: సాధారణ ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవటానికి అనువుగా ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఓటర్లకు ఓటు స్లిప్పులు సోమవారం పంపిణీ చేశారు. గ్రామంలో వీఆర్వో దేవప్రియుడు, బూత్ లెవల్ అధికారులు ఓటర్ల ఇళ్లకు వెళ్లి స్లిప్పులు ఇచ్చారు. ఓటర్ల జాబితాలో ఓటు సీరియల్, ఏ పోలీంగ్ కేంద్రంలో ఓటు ఉందనే విషయం ఓటర్ల సిప్పులో వివరాలు పొందుపరిచారు.

పోరంకిలో టీడీపీ స్లిప్పుల పంపిణీ

ఎన్నికల కమిషన్ ఉత్తర్వులకు వ్యతిరేకంగా పోరంకి గ్రామంలో టీడీపీ నేతలు ఓటర్లకు స్లిప్పులు సోమవారం పంపిణీ చేశారు. టీడీపీ నేతలు బాహాటంగా ఓటు స్లిప్పులు చట్ట వ్యతిరేకంగా పంపిణీ చేసినా ఎన్నికల అధికారులు ఉదాసీనంగా వ్యవహరించారని ఆరోపణలు వచ్చాయి. టీడీపీ నేతలు ఓటర్ల ఇళ్లకు వెళ్లి ఓటు స్లిప్పులు ఇచ్చి తమకే ఓటు వేయాలని ఒత్తిడి చేశారు. అధికారులు ఇకనైనా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

నేడు వంశీ ఎన్నికల ప్రచారం

ఉంగుటూరు: మండలంలో పలుగ్రామాల్లో గన్నవరం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ ఎన్నికల ప్రచారం మంగళవారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వింత శంకర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 6గంటలకు కొయ్యగూరపాడు, ఆముదాలపల్లి. సాయంత్రం 3గంటలకు ఆత్కూరు గ్రామంలో ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

అంకమ్మ ఆలయంలో భజన

నాగాయతిప్ప (మోపిదేవి): గ్రామంలో వేంచేసిన శ్రీ అంకమ్మ అమ్మవారి ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సోమవారం మహిళలు భజన కార్యక్రమం నిర్వహించారు. టీటీడీ జిల్లా శాఖకు చెందిన ధర్మాచార్యులు గరికపాటి వీరాంజనేయులు నేతృత్వంలో ఈ భజన భక్తి శ్రద్ధలతో జరిగింది.